కేసీఆర్ కుటుంబంపై కుట్రలు

- కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటే...
- ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అన్యాయం
- జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్

మనోహరాబాద్, మార్చి 15 : లోక్‌సభ ఎన్నికల కోడ్ వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్ గౌడ్ ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను ఖండించారు. ఎన్నికల నోటిఫికేషన్ సమయంలో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు ముందస్తు ప్రణాళికతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని విమర్శించారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని? సుప్రీంకోర్టు ఆదేశాలను ఈడీ ఉల్లంఘిస్తుందని, ఇది పూర్తిగా చట్ట విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టులో పిటిషన్ ఉండగా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆదరణను ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్‌లు కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు

ఎస్పీ బాలస్వామి

మాట్లాడుతున్న ఎస్పీ బాలస్వామి

రామాయంపేట, మార్చి 15 : జిల్లావ్యాప్తంగా దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎస్పీ బాలస్వామి తెలిపారు. గురువారం రాత్రి రామాయంపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను తనిఖీ చేశారు. సీఐ వెంకటేశ్, ఎస్సై రంజిత్‌తో సమావేశమై కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి నుంచి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. నమోదైన కేసుల దర్యాప్తును సత్వరమే పూర్తి చేసి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రజల రక్షణ కోసం ప్రతి గ్రామంలో సీసీకెమెరాలను ఏర్పాటు చేయించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో వచ్చే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతన్నామని తెలిపారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని సీఐ వెంకటేశ్, ఎస్సై రంజిత్‌కు ఎస్పీ బాలస్వామి సూచించారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

గంగారంలో విఠల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిలిపిచెడ్, మార్చి 15: మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి శుక్రవారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యా ప్రమాణాలు పెంచాలి

- 'అమ్మ' ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలి
- 'మన ఊరు - మనబడి' పనులు పూర్తి చేయాలి
- కలెక్టర్ రాహుల్‌రాజ్

సమావేశంలో మాట్లాడుతున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రమేశ్

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 15 : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించే లక్ష్యంతో ముందుకెళ్తున్నదని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో 'అమ్మ' ఆదర్శ పాఠశాలల కమిటీ ఏర్పాటు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల నిర్వహణ, 'మనఊరు-మనబడి' పనుల పూర్తిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ దగ్గర పడుతున్న తరుణంలో పాఠశాలల్లో మౌలిక, కనీస వసతుల కల్పన పనులను ప్రారంభించాలన్నారు. ఇప్పటి నుంచి పనులను ప్రారంభించి, పాఠశాలలు తెరిచే జూన్ 12వ తేదీలోగా పూర్తి చేయించాలని ఆదేశించారు. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల మరమ్మతులు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, ఉపాధి పథకంలో కిచెన్ షెడ్స్, టాయిలెట్స్ నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. జిల్లా సమైక్య భవన నిర్మాణంపై టెక్నికల్ సిబ్బందితోపాటు మహిళా సమైక్య సభ్యులకు గైడ్‌లైన్స్ ఇస్తామన్నారు. చేపట్టిన పనులను జూన్‌లోగా పూర్తి చేయాలన్నారు. పనులు ప్రారంభించిప్పుడు, ముగిసిన తరువాత ఫొటోలు తీసుకుని ఎంబీ రికార్డు చేసి ఏఈ, డీఈ, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. 'అమ్మ' ఆదర్శ పాఠశాల కమిటీ అత్యవసర పనులకు సుమారు రూ.25వేలు వినియోగించుకోవచ్చని తెలిపారు.అమ్మ పాఠశాల నిర్వహణ కమిటికీ ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలన్నారు. పాఠశాలల్లో చేపట్టిన పనులకు రూ.లక్ష వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, రూ. లక్షకు పైగా పనులకు ఎంబీ బుక్‌లను పరిశీలించి కలెక్టర్ ద్వారా చెల్లింపులు చేయాలన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల కలెక్టర్ రమేశ్, డీఆర్డీవో శ్రీనివాస్‌రావు, జడ్పీ సీఈవో ఏల్లయ్య, మెప్మా పీడీ ఇందిర, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల్లో సమస్యలు రావొద్దు

నర్సాపూర్, మార్చి 15 : కౌంటింగ్ కేంద్రాలతోపాటు, స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని చూడాలని అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్‌లను శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలతో బీవీఆర్ఐటీ కళాశాలను సందర్శించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోసం నర్సాపూర్ నిమోజక వర్గంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో 5 సెగ్మెంట్‌లకు కౌంటింగ్ సెంటర్, ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో 2 సెగ్మెంట్‌లకు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కమలాద్రి, బీవీఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య ఉన్నారు.

పార్ట్‌టైమ్, గెస్ట్ అధ్యాపకులకు ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 15 : జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో బోధించడానికి గెస్ట్, పార్ట్‌టైమ్ మహిళా అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వాసంతిపిళ్లై శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జువాలజీ, బాటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ బోధించడానికి పార్ట్‌టైమ్ అధ్యాపకులను, ఫిజిక్స్ సబ్జెక్ట్ బోధించడానికి గెస్ట్ అధ్యాపకుడిని నియమిస్తున్నట్లు తెలిపారు. పీజీతోపాటు నెట్, సెట్ అర్హత ఉన్న మహిళా అభ్యర్థులు ఈ నెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7901097706 ఫోన్‌నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

బీసీలు సంఘటితం కావాలి

మాట్లాడుతున్న గంగారాం

రామాయంపేట, మార్చి 15: బీసీలు సంఘటితంగా ఉంటేనే హక్కులను సాధించవచ్చని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, కోశాధికారి సుంకోజు దామోదర్‌చారి అన్నారు. శుక్రవారం రామాయంపేటలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బీసీ సంఘం జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా చింతల శేఖర్, క్రమశిక్షణ విభాగ్ అధ్యక్షుడిగా పోచమ్మల గణేశ్, పట్టణ ఉపాధ్యక్షుడిగా పచ్చంటి రాము, కార్యవర్గ సభ్యుడిగా వెల్ముల రమేశ్, డి.ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా శ్రీశైలం ఎన్నికయ్యారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుపై ఆర్యవైశ్యుల హర్షం

రామాయంపేట, మార్చి 15 : ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తేనని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంపై ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామాయంపేటలోని మెదక్ చౌరస్తాలో ఆర్యవైశ్యులు ర్యాలీగా చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యం, మండలాధ్యక్షుడు సూదం మల్లేశం, డీబీఆర్ శంకరయ్య, ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

రామాయంపేట, మార్చి 15 : అనారోగ్యంతో వివాహిత మృతి చెందిన ఘటన రామాయంపేటలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. పట్టణానికి చెందిన శ్రీనివాస్, పుష్పకార్ సువర్ణ(44) దంపతులు ఉన్నారు. వీరికి నలుగురు కూతుళ్లు. కొన్ని రోజులుగా సువర్ణ అనారోగ్యంతో బాధపడుతున్నది. శుక్రవారం ఇంటివద్ద చికిత్స తీసుకుంటుండగా ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందింది. తల్లి మృతి చెందడంతో నలుగురు కూతుళ్ల రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్ మృతురాలి కుటుంబీకులను పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రూ.5వేల ఆర్థికసాయాన్ని కార్యకర్తల ద్వారా అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నిజాంపేట, మార్చి 15 : మండలంలోని నార్లపూర్‌లో డ్వాక్రా మహిళలకు శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధికారులు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. బ్యాంక్ లావాదేవీలపై మహిళా సమాఖ్య సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సమావేశంలో బ్యాంక్ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ మిట్టపల్లి రాజు, ఎఫ్ఎల్సీ మహేందర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE
ORIGINAL DOCUMENTS MISSING

Notice is hereby given that the property being Agricultural land in bearing Sy.No.95 extent Ac. 0-34 guntas and Sy.No.96 extent of Ac. 1-26 guntas, total extent Ac. 2-20 guntas, situated at Pathoor village & Siwar, Mandal & District Medak, vide registered doc. No.1888/2008 and property being Agricultural land in bearing Sy.No.94 total extent Ac.0-36 guntas, situated at Pathoor village & Siwar, Mandal & District Medak, vide registered doc. No.1875/2008 are there about belongs to Mr. Mohammed Yousuf S/o. Mohammed Aziz, age about 48 years, R/o. H.No.1-10-71/11/2, Venkat Rao Nagar Colony Medak town, Mandal & Dist Medak. On 12-03-2024 at about 11.00 A.M. my client was travelling from his house Venkat Rao Nagar Colony to District Collector office at Medak by his two wheeler, unfortunately the above said original documents have fell down from the vehicle and the same are not traceable. If anybody is in possession of the above said original documents relating to the said property they are requested to hand over the same to the below address.

Sd/- **MIRZA HAFEZ ALI BAIG**
Advocate, Medak
R/o. H.No.3-5,23, Choti Dargah locality, Medak Town, Mandal & District Medak.
Cell No. 8688209345

బస్సును ఢీకొట్టిన లారీ

ముగ్గురికి తీవ్రగాయాలు

రామాయంపేట, మార్చి 15 :రామాయంపేట బైపాస్ వద్ద గురువారం రాత్రి ట్రావెల్ బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలు హైదరాబాద్ నుంచి రామాయంపేటకు పెళ్లి విందుకు వెస్తున్న ట్రావెల్ బస్సును కామారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ రామాయంపేట బైపాస్ వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ట్రావెల్ బస్సు డ్రైవర్ హరిబాబుతోపాటు బస్సులో ప్రయాణిస్తున్న ఉత్తం కుమార్, రమేశ్ తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించి, వైద్యచికిత్స చేయించారు.

పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

పెద్దశంకరంపేట, మార్చి 15 : మండలకేంద్రలో దుర్గమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ కోరారు. శుక్రవారం దుర్గమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠాపన ఆహ్వానపత్రికను ఆవిష్కరించారు. మాధవానంద సరస్వతీ స్వామి ఆశీస్సులతో ఏప్రిల్ 4 నుంచి 9వ తేదీ వరకు ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, సుభాశ్‌గౌడ్, దశ్వంత్, రవీందర్, సత్యనారాయణ, మనోహర్, సంగమేశ్వర్ ఉన్నారు.

పనులు ప్రారంభం

నర్సాపూర్, మార్చి 15 : మున్సిపల్ కార్యాలయ ప్రహరీ నిర్మాణానికి రూ.7.5 లక్షలు మంజూరు చేశామని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం రాయరావు చెరువు కట్ట సుందరీకరణ పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు యాదగిరి, రాంచందర్, మున్సిపల్ కమిషనర్ జైత్‌రాం నాయక్, మేనేజర్ మధుసూదన్, అసిస్టెంట్ ఇంజినీర్ కిష్టయ్య, నాయకులు ఆంజనేయులుగౌడ్, భిక్షపతి పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదగాలి

పెద్దశంకరంపేట, మార్చి 15: మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఐకేపీ ఏపీఎం గోపాల్ అన్నారు. శుక్రవారం స్త్రీ శక్తి భవనంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే యూనిఫాం కుట్టడంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు యూనిఫాం అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. మహిళా సమైఖ్య మండ ల అధ్యక్షురాలు ఫౌజియా, సీసీలు నిరంజన్, యోహాన్, సునీత ఉన్నారు.

వెల్దుర్తిలో ఫరియా అబ్దుల్లా సందడి

హీరో, హీరోయిన్‌లపై చిత్రీకరణ

వెల్దుర్తి, మార్చి 15 : మండల కేంద్రమైన వెల్దుర్తి శివారు దేవతల చెరువు వద్ద సినిమా షూటింగ్ సందడి నెలకొంది. మసూద, పరేషాన్ సినిమాల హీరో తిరువీర్, జాతిరత్నాలు సినిమా ఫేం ఫరియా అబ్దుల్లా, బాహుబలి ఫేం కాలకేయ ప్రభాకర్‌తో పాటు కన్నడ హీరో రిషీ, రవీందర్ విజయ్‌తో పాటు పలువురు ఆరిస్టులు పాల్గొనగా ఫైట్ సీన్ చిత్రీకరించారు. ఈ సందర్భంగా ప్రొడక్షన్ సిబ్బంది మాట్లాడుతూ.. రవి పనాస ప్రొడక్షన్ ఫిల్మ్స్ బాన్యర్‌లో తిరువీర్, ఫరియా అబ్దుల్లా హీరో, హీరోయిన్‌లుగా జీజీ విహారీ దర్శకత్వంలో, రవికుమార్ పనాస ప్రొడ్యూసర్‌గా 'భగవంతుడు' సినిమా షూటింగ్ చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఫైట్ సీన్‌ను చిత్రీకరించామని, సోమవారం మరో నాలుగు రోజుల పాటు పలు సన్నివేశాలను ఇక్కడ చిత్రీకరిస్తామని, పూర్తిగా తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా ఉంటుందని తెలిపారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా విద్యాధికారి రాధాకిషన్

మాట్లాడుతూ డీఈవో రాధాకిషన్

మెదక్ రూరల్, మార్చి 15 : పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ సూచించారు. శుక్రవారం మెదక్ మండలం మాచవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలను ధైర్యంగా రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంవో సుదర్శనమూర్తి, ఎంఈవో నీలకంఠం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులకు 'విశ్వకర్మ' రుణాలు ఇవ్వాలి

అదనపు కలెక్టర్ రమేశ్

మెదక్ అర్బన్, మార్చి 15 : ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంలో అర్హులకు రుణాలు ఇవ్వాలని అధికారులను అదనపు కలెక్టర్ రమేశ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో పీఎం విశ్వకర్మ యోజన పథకం రుణా ల మంజూరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లబ్ధిదారుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులకు రుణాలు ఇవ్వాలన్నారు. 'విశ్వకర్మ' పథకానికి ఎంపికైనవారికి 5-7 రోజులు ప్రాథమిక శిక్షణ, 15 రోజులు సాంకేతిక శిక్షణ ఇచ్చి, రూ.15వేల విలువైన పనిముట్లు అందజేయాలని సూచించారు. బ్యాంకు ద్వారా మొదటగారూ. లక్ష, రెండో విడతగా రూ. 2 లక్షల రుణం ఇస్తామని తెలిపారు. పీఎంఈజీఎం, పీఎం ముద్ర, పీఎం స్వనిధి పథకాల్లో రుణాలు తీసుకున్నవారికి పీఎం విశ్వకర్మ పథకం వర్తించదన్నారు.

తల్లీకూతురు అదృశ్యం

రవళి, ప్రువన

చేగుంట, మార్చి 15 : తల్లీ కూతురు అదృశ్యమైన ఘటన చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. గుమ్మడిదల మండలం నాగిరెడ్డిగూడెంకు చెందిన రవళి తన కూతురుతో కలిసి రెండు రోజుల క్రితం చేగుంట మండలం రెడ్డిపల్లిలో ఉన్న సోదరుడు రాజేందర్‌రెడ్డి ఇంటికి వచ్చింది. గురువారం తిరుగు ప్రయాణంలో ఆటో ఎక్కిన ఇద్దరూ ఇంటికి వెళ్లలేదు. సెల్ ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్ రావడంతో సోదరుడు రాజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాల్‌రాజ్ తెలిపారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

చేగుంట, మార్చి 15 : చేగుంట మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం చేగుంటలో సీసీరోడ్లు, అసంపూర్తిగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.50లక్షలతో చేపట్టనున్న పనులను ఆయన ప్రారంభించారు. కస్తూర్బా పాఠశాల హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చందాయిపేట, పోలంపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, రెడ్డిపల్లి సొసైటీ చైర్మన్ పరమేశ్, మాజీ సర్పంచ్ భాస్కర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్‌కుమార్, నాయకులు శ్రీకాంత్, రాజు, సాయికుమార్‌గౌడ్, స్టాలిన్, నర్సింహులు, లక్ష్మి, విజయపాల్‌రెడ్డి, బాలరాజ్, నగేశ్, ముజామిల్, సంతోష్, మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

హస్తాల్‌పూర్‌లో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

వెల్దుర్తి, మార్చి 15 : పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ప్రభుత్వం ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు వెటర్నరీ లైవ్‌స్టాక్ అధికారి ఫజల్ తెలిపారు. వెల్దుర్తి మండలంలో మొత్తం 8927 పశువులు (ఎడ్లు, ఆవులు 2141, గేదెలు, దూడలు 6786) ఉన్నాయని, వచ్చే నెల ఏప్రిల్ 20వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం హస్తాల్‌పూర్‌లో 150 పశువులకు టీకాలు వేశామని వివరించారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

అల్లాదుర్గం, మార్చి 15 : మండలంలోని ముస్లాపూర్ గ్రామంలో ఎస్సీ బాలస్వామి ఆదేశాలతో పోలీసులు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ రహదారి 161 అధికారులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం నిర్మించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 15 : జిల్లా కేంద్రంలోని పటేల్‌కుంటలో మున్సిపాలిటీకి చెందిన 67 దుకాణాలు శిథిలావస్థకు చేరాయని, అక్కడ దుకాణాలను తొలి గించి, ఆ స్థలంలో మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మిం చాలని నిరుద్యోగ యువజన సంఘాల ఐక్యాచరణ సాధ న సమితి నాయకులు పేర్కొన్నారు. ఈ మ మేరకు శుక్ర వారం కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు నాయకులు బాలరాజ్, రవి, ప్రవీణ్, నాగరాజ్‌గౌడ్, శేఖర్ తదితరులు వినతి పత్రం అందజేశారు. శిథిలావస్థకు చేరిన దుకాణాలు తొలిగించి, నూతనంగా ప్రభుత్వ కార్యాలయాన్ని నిర్మించి, పట్టణాభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

చిలిపిచెడ్‌లో మహిళా ఉపాధ్యాయులకు సన్మానిస్తున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

చిలిపిచెడ్, మార్చి 15 : మహిళ లేని ఇల్లు దీపం లేని కోవెల అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం చిలిపిచెడ్ ప్రాథమిక పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ.. స్త్రీలను గౌరవించే ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కృష్ణ, మండలాధ్యక్షుడు రఘువేందర్, కేజీబీవీ రాష్ట్ర అధ్యక్షురాలు స్వరూపా రాణి, చండూర్‌కు చెందిన చౌటకూరి గోవర్ధన్‌రెడ్డి బ్రదర్స్, చిట్యాల్‌కు చెందిన తార విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యయులు పాల్గొన్నారు.

జేబీఎస్‌కు రాత్రి బస్సు నడపాలి

చిలిపిచెడ్, మార్చి 15 : మండలంలోని అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్ గ్రామాల మీదుగా రాత్రి సమయంలో సికింద్రాబాద్ నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్‌లు కోరారు. ఉదయం అజ్జమర్రి నుంచి నేరుగా జూబ్లీ బస్టాండ్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని మాజీ సర్పంచ్‌లు పరాశురాంరెడ్డి, రాజునాయక్ తదితరులు శుక్రవారం నర్సాపూర్ డిపో ఇన్‌చార్జి మేనేజర్ లక్ష్మణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వారి వెంట ఫైజాబాద్ మాజీ ఉప సర్పంచ్ గోపాల్, బల్‌రాజ్ ఉన్నారు.

'ధరణి' సమస్యలను పరిష్కరించాలి

- ప్రభుత్వ భూములను అక్రమించిన వారికి నోటీసులు జారీ చేయాలి
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

తహసీల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

చిలిపిచెడ్(కొల్చారం), మార్చి 15 : జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకొనే బాధ్యత తహసీల్దార్‌దేనని అదనపు కలెక్టర్ వెంకటేశ్వ